## రేపు ఫెన్సింగ్ పోటీలకు ఎంపికలు

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

ఈ నెల 14, 15వ తేదీలలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో నిర్వహించే 10వ రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ మెన్, ఉమెన్, 7వ రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ అండర్-23 మెన్, ఉమెన్ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఉమ్మడి కడప జిల్లా సీనియర్, యూత్ టీం సెలెక్షన్స్ 12వ తేదీ ఉదయం 10 గంటలకు రాజంపేట ప్రభుత్వ జూనియర్ కలాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తామని రాష్ట్ర ఫెన్సింగ్ అసోసియేషన్ కోశాధికారి ఎ.చంద్రకళావతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారు ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఐడి కార్డు కలిగి ఉండి సర్టిఫైడ్ ఫెన్సింగ్ కోచ్ నుండి ట్రైనింగ్ సర్టిఫికేట్ లేదా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఎపి వారు నిర్వహించిన ఫెన్సింగ్ పోటీలో ఆడినవారు మాత్రమే అర్హులని తెలిపారు. వారి సర్టిఫికెట్ జిరాక్స్ కాపీతో పాటుగా ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ కాపీ, వారి వ్యక్తిగత ఫెన్సింగ్ ఎక్విప్మెంట్‌తో హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9490863917 ఫోన్ నంబరును సంప్రదించాలన్నారు.

# యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సర్క్యులర్ 64ను రద్దు చేయాలి
- సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాణెమ్మ, జి.రెడ్డెప్ప డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట వంటావార్పు
- 36 గంటల దీక్షలకు సిపిఎం, సిఐటియు, అంగన్వాడీల మద్దతు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

**ప్రజాశక్తి - రాయచోటి టౌన్**

ప్రభుత్వం యానిమేటర్లకు మూడేళ్ల వరకే ఉద్యోగం ఉండేలా విడుదల చేసిన కాలపరిమితి సర్క్యులర్ 64ను వెంటనే రద్దు చేయాలని యానిమేటర్ల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాణెమ్మ జి.రెడ్డెప్ప డిమాండ్ చేశారు. యానిమేటర్ల రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 36 గంటల దీక్షలు మొదటి రోజు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న యానిమేటర్లు రాత్రి కలెక్టరేట్ వద్దనే నిద్రపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పేదరిక నిర్మూలనకు పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక ప్రగతికి తోడ్పడే 28 వేల మంది యానిమేటర్ల కుటుంబాలు ప్రభుత్వ అనాలోచనతో విడుదల చేసిన 64వ సర్క్యులర్‌తో రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచించుకొని మూడు సంవత్సరాల కాలపరిమితి రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమ్మ, కోశాధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రూ.8 వేల జీతంలో ప్రభుత్వ యాప్‌లకు, రవాణా ఖర్చులకు 3వేలు ఖర్చు పోగా, కేవలం రూ.5 వేలతో కుటుంబాలు నెగ్గుకు రావాలంటే చాలా ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. జీతాలు రాక, చేసిన అప్పులతో వ్యథకు గురై పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, పెరిగిన ధరలతో తీవ్ర ఇక్కట్లతో మానసిక ఆందోళనల నుండి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి.పి శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి గొప్పగా చెప్పుకునే ప్రభుత్వం ఉద్యోగుల పట్ల భద్రత గౌరవం ఇవ్వక పోవడం దారుణమన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.చంద్రశేఖర్, ఎ.రామాంజులు మాట్లాడుతూ ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని, సిబిఒహెచ్ఆర్ అమలు చేసి, సంఘాల మెర్జింగ్ ఆపాలని, రూ.పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాపితంగా నిరవధిక సమ్మె కైనా సిద్ధమవుతామని హెచ్చరించారు. జిల్లాలో గ్రూపులు తక్కువ ఉన్నాయనే నెపంతో విధుల నుండి తప్పించడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. అంగన్వాడీ, ఆశా, మున్సిపల్ సంఘాల ప్రతినిధులు భాగ్యలక్ష్మి, బంగారుపాప, ఖిజాబి, ముంతాజ్, సురేంద్ర పాల్గొని యానిమేటర్ల ముఖ్యమైన డిమాండ్ల సాధన పోరాటానికి తమ సంఘీభావం తెలిపారు. అనంతరం వంటా వార్పులో భాగంగా కలెక్టరేట్ వద్ద భోజనం వండుకుని తిన్నారు. రాత్రి కూడా అక్కడే పడుకుంటామన్నారు. కార్యక్రమంలో యానిమేటర్లు పవన్, రెడ్డెప్పరెడ్డి, రమణారెడ్డి, ప్రశాంతి, రామంజులమ్మ, కన్యాకుమారి, చెన్నమ్మ, ప్రసన్న, పెద్దఎత్తున యానిమేటర్లు పాల్గొన్నారు.

వంటావార్పులో యానిమేటర్లు

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : కలెక్టర్

**ప్రజాశక్తి -రాయచోటి**

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలు చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై ఎస్‌పి కృష్ణా రావుతో కలిసి కలెక్టర్ గిరీష, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి, రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్‌డిఒలు రంగ స్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, ఎన్‌జిఒలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేసి సహకరించాలన్నారు. సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఎఎన్ఎంలు, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఎన్జీవోలు బాల్య వివాహాలు అధికంగా జరిగే ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించి వివాహం చేసుకోబోయే అమ్మాయిలకు, అబ్బాయిలకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాల్య వివాహాలు జరగడం చాలా బాధాకరమన్నారు. బాల్య వివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితం నాశనం అవుతుందని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. చాలా పాఠశాలల్లో కేవలం పెళ్లి కోసమే అమ్మాయిలు డ్రాప్ అవుట్ అవుతుంటారని అమ్మాయిల డ్రాప్ అవుట్ లిస్టుపై ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆర్‌డిఒలు, తహశీల్దార్‌లు, ఎంపిడిఒలు, ఐసిడిఎస్, వైద్యాధికారులు, విద్య శాఖ అధికారులు సమన్వయంతో ప్రతి నెల క్రమం తప్పకుండా డివిజన్ స్థాయి, మండలస్థాయి గ్రామస్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. బాల్య వివాహాలపై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని అన్నమయ్య జిల్లాలో ఒకటి కూడా బాల్య వివాహం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎస్‌పి కృష్ణారావు మాట్లాడుతూ తెలిసి తెలియని చిన్న వయసులో బాలికలు వివాహం చేసుకోవడం జీవితంలో ఎదుగుదలకు ఎన్నో రకాలుగా అవరోధం కలిగిస్తుందన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు 21 సంవత్సరాలలోపు అబ్బాయికి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి, వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఇది బెయిలు లభించని నేరమన్నారు. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్సో చట్టం కింద 10 సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించవచ్చునన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్‌పి, జెసి చేతుల మీదుగా బాల్యవివాహాల నిరోధక చట్టం-2006, పోస్టర్‌ను ఆవిష్కరించారు.

బాల్య వివాహాల నిరోధక చట్టం పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, అధికారులు

# రెగ్యులర్ ఎబిసిడబ్ల్యూఒను నియమించాలి : ఎస్ఎఫ్ఐ

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

మండలానికి రెగ్యులర్ ఎబిసిడబ్ల్యూఒను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎబిసిడబ్ల్యూఒ కార్యాలయం ఎదుట మంగళవారం ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ ఎబిసిడబ్ల్యూఒకు జిల్లా ఇన్‌ఛార్జి అధికారిగా బాధ్యతలు ఇవ్వడంతో రాజంపేట సహాయ సంక్షేమ అధికారి కార్యాలయంలో పాలన వ్యవస్థ పూర్తిగా కుంటుపడిందన్నారు. తక్షణమే కలెక్టర్ స్పందించి రాజంపేట పార్లమెంటు హెడ్‌క్వార్టర్‌లో ఎబిసిడబ్ల్యూఒను నియమించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వార్డెన్ విధులకు డుమ్మా కొడుతుండడంతో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలు ఎవరి దృష్టి తీసుకుపోవాలో తెలియక విధుల్యార్థులు అవేదన చెందుతున్నారన్నారు. హాస్టల్ పర్యవేక్షణ చేసి విద్యార్థుల సాధక బాధలు తెలుసుకునే నాధుడే లేరన్నారు. బిసి హాస్టల్ వార్డెన్లు విధులకు సక్రమంగా హాజరుకాకుండా వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. రాజంపేట, కోడూరు పట్టణాలలో ఉన్న బిసి వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించటంలో, వారికి మౌలిక వసతులు కల్పించటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలపైన ప్రధానంగా మెను సక్రమంగా అమలు కావటం లేదని, విద్యార్థుల హాజరు మీద అవకతవకలు ఉన్నాయని పలు మార్లు జిల్లా ఇన్‌ఛార్జి అధికారి సందప్పకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వార్డెన్లకు వత్తాసు పలుకుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలపై పలుమార్లు తెలిపినా ఫలితం లేదన్నారు. బిసి సంక్షేమ హాస్టళ్లలో మాన్యువల్ అటెండెన్స్ ఉండడం ద్వారా వందలాది మంది విద్యార్థులను చేర్చుకొని విద్యార్థులు హాస్టల్‌లో ఉండకపోయినా తప్పుడు హాజరు చూపి బిల్లులు పెట్టుకుంటూ ప్రభుత్వ సొమ్మును అప్పనంగా కాల్ చేస్తున్నారని విమర్శించారు. వీటిపై విచారణ జరిపి వారి పైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉపేంద్ర, అంజి, హరి, వెంకటేష్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి

## తప్పడు ఫిర్యాదులు చేస్తే చర్యలు : ఆర్‌డిఒ

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఎవరైనా ఐదుకు మించి క్లైములు ఇచ్చినా, తప్పుడు ఫిర్యాదులు చేసినా అటువంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీ నాయకులతో ఓటర్ల జాబితా చేర్పులు, మార్పులు తొలగింపులపై వచ్చిన ఫిర్యాదులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. టిడిపి మద్దతుదారుల ఓట్లను తొలగించడానికి ఆన్‌లైన్ చేసిన వారి వివరాలను తెలపాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు కోరారు. తాము ఇప్పటివరకు 14 వేల క్లైములు ఇచ్చామని, 3500 క్లెయిమ్‌లను రిజెక్ట్ చేశారని పేర్కొన్నారు. అవి ఎందుకు రిజెక్ట్ చేశారో?, ఏ కారణాలు చేత రిజెక్ట్ చేశారో తమకు వివరాలు తెలపాలని ఆర్‌డిఒ దృష్టికి తీసుకొచ్చారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అయినప్పటి నుంచి టిడిపి శ్రేణులకు చెందిన 891 మంది ఓటర్లను తొలగించాలని టిడిపి వారే ఫిర్యాదు చేసినట్లు తప్పుడు క్లెయిములు ఆన్‌లైన్ చేసి మీకు పంపించారని, వారందరిపై క్రిమినల్ కేసులు బనాయించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 1716 క్లెయిములను పెండింగ్‌లో పెట్టారని ఆ క్లైములు ఎందుకు పెండింగ్‌లో పెట్టారో వివరాలు తెలియజేయాలని కోరారు. ఓట్లు తొలగింపునకు వైసిపి నాయకులకు సహకరిస్తున్న అధికారులపై ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, ఇక అధికారులపై కోర్టుకు వెళ్లి న్యాయస్థానంలో న్యాయం కోసం పోరాటాలు సాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, కాంగ్రెస్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 'పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి'

**ప్రజాశక్తి-రాయచోటి**

జిల్లాలో పరిశ్రమలు స్థాపించి అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 16వ జిల్లా పరిశ్రమల ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అధికారులు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులకు సంబంధించి ఇప్పటి వరకు1482 దరఖాస్తులు వచ్చాయని ఇందులో 1428 ధరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశామని పేర్కొన్నారు. గడువులోపల పరిష్కరించాల్సిన అర్జీలు 7 ఉన్నాయని వీటిని వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ-2020-23, రెండు పరిశ్రమలకు23,15,345, వైయస్సార్ జగనన్న బడుగు వికాసం కింద 9 యూనిట్లకు (వాహనాలు) పెట్టుబడి రాయితీకి సంబంధించి రూ.72,58,330 మంజూరు చేశామన్నారు. విద్యుత్ రాయితీ కింద ఒక పరిశ్రమకు రూ.1,95,865 మంజూరు చేశామని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం 2023-24 కింద జిల్లాలో ఇప్పటి వరకు 34 యూనిట్‌లకుగాను రూ.71.64 లక్షల బ్యాంకులు రుణ మంజూరు చేశామన్నారు. ఇంకా బ్యాంకుల యందు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వివిధ బ్యాంకుల ద్వారా రుణ మంజూరు చేయించవలసిందిగా లీడ్ బ్యాంకు మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. సులభతర వాణిజ్య విధానం కింద సింగల్ డెస్క్ పోర్టల్ నందు జనవరి 1,2022 నుండి అక్టోబర్ 31, 2022 వరకు వివిధ శాఖల నుండి పొందిన సేవల మీద దరఖాస్తుదారులను సర్వే చేయడం జరుగుచున్నందున వివిధ శాఖల అధికారులు ఫీడ్బ్యాక్ సర్వే చేయవలసిందిగా ఆదేశించారు. ఈ ఏడాది కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నందు మన రాష్ట్రము మొదటి ర్యాంకును పొందేందుకు జిల్లా పూర్తి తోడ్పాటు అందించాలని వివిధ శాఖల నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా నూతన పారిశ్రామిక విధానం 2023-27 నాలుగు సంవత్సరాలకు గాను విధి విధానాలు తప్పక అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం కింద ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన యూనిట్లను బ్యాంకు రుణాల ద్వారా వారిని ప్రోత్సహించి వారికి రుణ మంజూరు జరిగేలా చూడాలన్నారు. డిఐసి జిఎం జె.నాగరాజ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నెలకు ఒకటి చొప్పున 16 ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఎపిఐఐసి జడ్ఎం శ్రీనివాసమూర్తి, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, ఎల్‌డిఎం వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్‌టిఒ అనిల్ కుమార్, డిపిఒ ధనలక్ష్మి, విద్యుత్ ఎఇ నరేంద్రనాథ్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి నారాయణరెడ్డి, ఎస్ఎఫ్‌సి అధికారి నాగభూషణం పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

**ప్రజాశక్తి - రాయచోటి**

గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యమని కలెక్టర్ గిరీష, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్‌లో వారు ఆడుదాం ఆంధ్ర క్రీడా పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సచివాలయాలనికి రెండేసి చొప్పున కిట్లు వస్తాయని, పోటీలలో పాల్గొని గెలుపొందిన వారిలో ఒక కిట్ మహిళలు, ఒక కిట్ పురుషులకు అందజేస్తామన్నారు. అన్నమయ్య జిల్లాలో మొత్తం సచివాలయాలకు 501 కిట్లు అందుతాయన్నారు. ఈ కిట్లలో వాలీబాల్ నెట్, షటిల్ నెట్, క్రికెట్ కిట్ తదితరాలుంటాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు డిసెంబర్ 11 నుంచి జనవరి 15 వరకు ఈ ఆడుదాం ఆంధ్ర ప్రోగ్రాం నిర్వహిస్తామన్నారు. రాయచోటి పట్టణం లో క్రికెట్ స్టేడియం వేగంగా నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని త్వరలో స్టేడియం అందుబాటులోకి వస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాశాఖ అధికారి చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహనతోనే మానవ అక్రమ రవాణా నియంత్రణ

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

అవగాహనతోనే మానవ అక్రమ రవాణా నియంత్రణ సాధ్యమవుతుందని వన్‌టౌన్ సిఐ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. గ్రామ జ్యోతి డైరెక్టర్ సుభద్ర ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గల్ఫ్‌కు ఉపాధి కోసం వెళ్ళే వాళ్ళు స్థానిక ఏజెంట్స్ మోసాలకు మోసపోయి నష్ట పోవడం, బలవణ్మరణాలకు పాల్పడడం మానవ అక్రమ రవాణా కిందకే వస్తుందని తెలిపారు. ఎన్‌జిఒలు ఈశ్వరయ్య, డాక్టర్ జివిఎస్.బాబు, కవితా రాణి, మోహన్, పసల చంద్ర శేఖర్, అబు బక్కర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాపై ప్రజలను చైతన్య పర్చడానికి ఈ నెల 14న వాక్ ఫర్ ఫ్రీడమ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రేమ, పెళ్లి, ఉద్యోగం, శ్రమ దోపిడీ, భిక్షాటన, కిడ్నాప్ ఉద్యోగం తదితర మార్గాల ద్వారా మానవ అక్రమ రవాణా జరుగుతోందని వివరించారు. దీనిపై ఈ నెల 14వ తేదీన దేశ వ్యాప్తంగా ప్రభుత్వ అధికారులు, ఎన్‌జిఒలు, విద్యార్థులు కలిసి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

## హామీల అమలులో సిఎం విఫలం

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్ విఫలమయ్యారని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 99 శాతం హామీలు అమలు చేసినట్లు చెబుతున్న ప్రచారాన్ని ఆపాలన్నారు. ప్రజావేదిక కుల్చివేతతో మొదలైన విధ్వంసం అమరావతి రాజధాని పూర్తి చేయలేదని తెలిపారు. ప్రజలు అన్ని చూస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

## ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించండి

**ప్రజాశక్తి-రాయచోటి**

ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌కు సంబంధించి ప్రతిపాదనలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణం, కలెక్టర్, జెఇ, డిఆర్ఒ, బంగ్లాల నిర్మాణం అంశాలపై ఆర్‌అండ్‌బి అధికారులు, ఐసిసి కన్సల్టెన్సీ ఏజెన్సీ ప్రతినిధులతో కలెక్టర్, ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ముందుగా ఆర్‌అండ్‌బి అధికారులు, ఐసిసి కన్సల్టెన్సీ ప్రతినిధులు బంగ్లాలు, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మించనున్న స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో సదరు భవనాలను ఎంత విస్తీర్ణంలో నిర్మించనున్నారు, ఆ భవనాల ఆకృతులు, ల్యాండ్ స్కేపింగ్, రహదారుల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలలో అధికారులతో చర్చించి అందుకు సంబంధించిన మ్యాపులను కలెక్టర్ ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని చెప్పారు. అలాగే కలెక్టర్ బంగ్లా నిర్మాణానికి కూడా పరిపాలన అనుమతుల మంజూరు కోసం వెంటనే ప్రతిపాదన సమర్పించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఇఇ సహదేవరెడ్డి, డిఇ వెంకటసుబ్బయ్య, ఎఇ గిరీశ్వర్రావు, ఐసిసి కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

## వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని, అప్పటి వరకూ పోరాటాన్ని కొనసాగించాలని వాల్మీకి సంఘం వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌టి పునరుద్ధరణే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. కురబలకోట మండలంలోని దొమ్మనబావిలో నిర్వహించిన వాల్మీకి గర్జన విజయవంతంపై హర్షం వక్తం చేశారు. వాల్మీకి గర్జన సభకు ఉమ్మడి చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు, కృష్ణ, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాలతోపాటు కర్ణాటక రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన వాల్మీకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సద్దల జయసింహ, మదనపల్లె పట్టణ అధ్యక్షులు మంజునాథ్, రెండవ వార్డు మహిళ అధ్యక్షులు నిర్మలమ్మ, జయసింహ, వలసల మంజునాథ్, బొంత రామకృష్ణ, నిర్మలమ్మ, బొంత శ్యామలమ్మ, తుమ్మల కమలమ్మ, కంచర్ల నరసింహులు, బొంత సోమశేఖర్ పాల్గొన్నారు.

## పేద ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్నా

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పేద ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్నా జానీబాషాపురంలో నిర్వహించారు. ప్రముఖ డాక్టర్ ఇక్బాల్ పేద ముస్లిం పిల్లలకు వడుగులు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.జి.ఇనాయతుల్లా బాలుర కుటుంబ యజమానికి ఉచితంగా వడుగులు చేయించి మందులతో పాటు ఒక ఎర్ర దుప్పటి, ఐదు కిలోల గోధుమపిండి, కిలో చక్కెర, కిలో ఉద్ది బేడలు, అర కిలో నెయ్యి, లీటరు పామాయిల్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో ఉచిత వడుగుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. పేద కుటుంబాల వారు ఇబ్బంది పడకుండా వారి బిడ్డలకు ఉచిత ఒడుగులు చేస్తున్నామని, ఎవరైనా వడుగులు చేయించుకోవాలని కోరిక ఉన్నవారు తమను సంప్రదిస్తే వారు చెప్పిన సమయానికి ఉచితంగా వడుగులు చేయించి సంప్రదాయబద్ధంగా వస్తువులు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు వడుగులు చేయించుకున్న బాలురకు శుభం కలగాలని, ఆ కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ముజఫర్ అహ్మద్, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల చైర్మన్ ఎస్ఎండి కరీం, మోసిన్ ఖాన్, కరీం, జానీ బాషాపురం జానీ మోసిన్ పాల్గొన్నారు.

సంప్రదాయ వస్తువులు అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

# చెల్లింపులను వేగవంతం చేయండి : గిరీష

**ప్రజాశక్తి - రాయచోటి**

జిల్లాలోని ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఎన్.హెచ్ 71 భూసేకరణ, పరిహారం చెల్లింపులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ముదివేడు బ్యాలెన్స్ రిజర్వాయర్, ఎన్‌హెచ్-71 భూసేకరణ పరిహారం చెల్లింపు అంశంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించి మొత్తంగా 1074.63 ఎకరాలు అవసరం కాగా వందశాతం భూసేకరణ చేయడం చేశారని చెప్పారు. వీటిలో మొత్తం పట్టా భూములకు అవార్డ్స్ ప్రక్రియ పూర్తి చేశారన్నారు. 458 డికేటి భూములకు సంబంధించి కురబలకోట, బి.కొత్తకోట మండలాలలో ఇంకనూ 51 ఎకరాలు అవార్డ్స్ పాస్ చేయాల్సి ఉందని వచ్చేవారంలోగా సదరు 51 ఎకరాలకు అవార్డ్స్ జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కురబలకోట, బి.కొత్తకోట తహశీల్దార్లను అదేశించారు. ప్రాజెక్టులో ఏవైనా స్ట్రక్చర్లు ఉంటే అందుకు సంబంధించి సప్లిమెంట్ అవార్డులను కూడా వెంటనే పాస్ చేయాలని ఎస్‌డిఇకి సూచించారు. ఎన్‌హెచ్ఒ 71 మదనపల్లి నుంచి పీలేరు జాతీయ రహదారికి సంబంధించి మదనపల్లి , పీలేరులలో 23 ఎకరాల చొప్పున భూసేకరణ పెండింగ్‌లో ఉందని సదరు భూసేకరణను వచ్చే వారం లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ పూర్తి అయ్యి ఇప్పటికే అవార్డ్స్ పాస్ చేసిన భూములకు సదర్ నిర్వాసితులకు పరిహారం చెల్లింపులను వందశాతం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మదనపల్లి, పీలేరు మండలాలలో భూసేకరణ పెండింగ్ ఉన్న అంశంపై కారణాలను తహశీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. అవార్డ్స్ పాస్ అయిన వాటిలో కొంతమంది భూ యజమానులు ఎన్నిసార్లు సమాచారం అందించిన పరిహారం తీసుకొని వెళ్లడం లేదని తహశీల్దార్లు వివరించారు. దీనిపై ఆర్బిట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలని సంబంధితులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఆర్‌డిఒ మురళి, హెచ్ఎంఎస్ఎస్ యూనిట్-2 ఎస్.డి.సి గోపాలకృష్ణ, సంబంధిత తహశీల్దార్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న జనసైనికులు

## జనసేనతోనే రాష్ట్రాభివృద్ధి :'పసుపులేటి'

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల యువత ఆకర్షితులవుతున్నారని ఆపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం తంబళ్లపల్లి నియోజకవర్గానికి చెందిన మాజీ టీడీపీ నాయకులు అంగజాల రాజన్న, నరసింహులు, పసుపులేటి సుబ్రామ్, పిటియం మండలం ప్రధాన కార్యదర్శి అధికారి దేవేంద్ర, తంబళ్లపల్లి నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ రెడ్డి మోహన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగుతోందన్నారు. జన సేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కల్యాణ్ ఆశయాలు నచ్చి వేలకొద్దీ పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. ఈ చేరికలు చూస్తుంటే రేపు రాబోయే ఎన్నికల్లో పవన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ప్రతి ఒక్కరూ అహర్నిశలు కష్టపడి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పెద్దమండ్యం మండలాధ్యక్షులు శంకర, ఉపాధ్యక్షులు, ప్రకాష్ రెడ్డి, నరేంద్రరెడ్డి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**ప్రజాశక్తి-కలికిరి**

మండల కేంద్రంలోని కలికిరిలో కపిలేశ్వరఆస్పత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య వైద్యశిబిరాన్ని కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు మెరుగైన ఆరోగ్యం కలిగి ఉండాలనే ఉద్దేశంతో కపిలేశ్వర హాస్పిటల్ రెండో వార్షికోత్సవం సందర్భంగా అతి తక్కువ ఖర్చుతో, అత్యాధునిక పరికరాలతో ప్రజలకు మాస్టర్ చెకప్ నిర్వహిస్తున్నామని అన్నారు. రూ. 8వేలు విలువ చేసే పలు రకాల రక్త పరీక్షలు, ఎక్సరేలు, స్కానింగ్‌లు రూ.3200లకే అందిస్తున్నామని అన్నారు. వైద్యం చేయించుకోవాలనుకునే వారు 15 లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## రైతులకు పంట రుణాలు

**ప్రజాశక్తి-తంబళ్లపల్లి**

మండల కేంద్రంలోని సింగల్‌విండో బ్యాంకులో రైతులకు అవసరమైన పంట రుణాలు, బంగారు తాకట్టుపై రుణాలు ఇవ్వడం జరుగుతుందని సింగల్ విండో చైర్మన్ భార్గవరెడ్డి, సిఇఒ భాస్కర్‌రెడ్డిలు తెలిపారు. సింగిల్ విండోలో ఇప్పటివరకు బంగారంపై కోటి రూపాయలు, పంట రుణాలపై మరో కోటి రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రుణాల అవసరమైన రైతులకు అప్పటికప్పుడే రుణాలు అందజేస్తామన్నారు. బంగారు తాకట్టుపై 75 పైసలు వడ్డీ పంట రుణాలపై 7 శాతం వడ్డీకే రుణాలు ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రతి గ్రామంలోనూ సిసి కెమెరాలు

**ప్రజాశక్తి-సుండుపల్లి**

వ్యాపారస్తులతో మాట్లాడుతున్న సిఐ తులసీరామ్

మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో గుడి, బడి, చర్చి, దేవాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని రాయచోటి రూరల్ సిఐ తులసి రామ్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వ్యాపా రస్తులు, నాయకులకు సమావే శంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోనూ పోలీసు సిబ్బంది అక్కడక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తారని చెప్పారు. చిరు దుకా ణాలు, దేవాలయాలు, చర్చిలు పలుచోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అరాచకాలు, దొంగతనాలు జరగకుండా నియంత్రించ వచ్చన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ మల్లీశ్వరీ

## గ్రామీణ పేదరిక తగ్గింపు ప్రణాళికబద్ధంగా ఉండాలి

**ప్రజాశక్తి-వీరబల్లి**

గ్రామీణ పేదరిక తగ్గింపు ప్రణాళిక ప్రణాళికాబద్ధంగా ఉండాలని మండల అభివృద్ధి అధికారిణి మల్లీశ్వరి కోరారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పేదరిక తగ్గింపు ప్రణాళికా అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ నిరుపేదల, నిస్సహాయక, అణగారిన కుటుంబాల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక అవసరాలు ఉండాలని సూచించారు. ఇఒపిఆర్‌డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రణాళికలో మహిళాసంఘాల పాత్ర ఎక్కువగా ఉండాలన్నారు. ఎపియం మాట్లాడుతూ గ్రామ సమాఖ్యల సిబ్బంది మహిళా సంఘాల సమావేశాల్లో చర్చించి సభ్యుల అవసరాలను యాప్‌లో నమోదు చేయాల న్నారు. కార్యక్రమంలో సిసిలు క్రిష్ణయ్య, శుభద్రమ్మ, వెంకటలక్ష్మి, నాగేంద్ర, గ్రామసమాఖ్యల సిబ్బంది పాల్గొన్నారు.

**మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు**

**I.P.No. 28/2021**

బత్తల చిన్నయ్య, తండ్రి గురయ్య. ...పిటీషనరు

వర్సెస్

1. సుబ్బరామిరెడ్డి, మెక్ డి ఎదురుగా, నూనెవారిపల్లె రోడ్, డి.నెం.6/969-సి-27, రాజంపేట.
2 పాల రాజా, డి.నెం. 6/969-సి-136, లక్ష్మీనగర్, నూనెవారిపల్లె రోడ్, రాజంపేట.
3.కె.నరసింహ, డి.నెం. 5/476-బి, సుద్దగుంతల వీధి, రాజంపేట.
4. మామిళ్ళ రవి, డి.నెం. 9/276-బి, మన్నూరు గొల్లపల్లె గ్రా॥, మన్నూరు పోస్టు,రాజంపేట మం.,
5 రాజాశెట్టి, డి.నెం. 2/212, ఇండ్లూరు గ్రా॥, పెనగలూరు పోస్టు, మండలం,
6. వి.జయమ్మ, భర్త వి.వెంకటేశు, డి.నెం. 2/432, నారాయణ నెల్లూరు గ్రా, పోస్టు, పెనగలూరు మం.,
7. దేరంగులశంకరయ్య, డి. నెం. 5/510-ఎ, ఎగువగడ్డ వీధి, రాజంపేట.
8. పాల కృష్ణయ్య, డి. నెం. 5/467-ఎ, సుద్దగుంతల వీధి, రాజంపేట
9.లక్ష్మీదేవి భర్త వెంకటసుబ్బయ్య, డి.నెం. 5/376, సత్యం ఆయిల్ మిల్ దగ్గర, హైదర్ నగర్, రాజంపేట,
10. సుబ్బయ్యనాయుడు, డి.నెం.5/676-,Opp.LIC బిల్డింగ్, రాజంపేట.

...రెస్పాండెంట్స్ 3 to 12

**నోటీసు**

పై తెలిపిన పిటీషనరు,రెస్పాండెంట్స్ అయిన మీపై దివాలా కోరుచూ పై కోర్టు నందు పిటీషను దాఖలు చేసి ఉన్నారు. మీ హాజరు నిమిత్తము కోర్టు నందు 12.10. 2023 వ తేదీన వాయిదా ఉన్నది. కనుక పై తేదీన పై కోర్టు నందు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//

**పి.సురేష్ కుమార్,**

**పిటీషనర్ పరం అడ్వకేట్, రాజంపేట.**

## ఇసుక కొరత గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా : డిఇ

**ప్రజాశక్తి-సుండుపల్లె**

మండలంలోని జరుగుతున్నటువంటి జగనన్న కాలనీలకు ఇసుక కొరత గురించి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని హౌసింగ్ డిఇ మురళీకృష్ణ తెలిపారు. జగనన్న కాలనీల కోసం ఇసుకను ఇబ్బందులు పెడుతున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. హౌసింగ్ అధికారులు వారానికి మూడు రోజుల్లో ఇసుక తోలుకోమని స్లిప్పులు ఇస్తుంటే వీటిని పోలీసులు అడ్డుకోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ విషయాన్ని తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకపోయామని అన్నారు. మా వంతు సహకారం అందిస్తామని డిఇ వారికి తెలిపారు.

# అసంపూర్తిగా ప్రహరీ నిర్మాణ పనులు

### విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం
### పట్టని అధికారులు

నాడు-నేడు పనులకు నోచని పాఠశాల

ప్రమాదకరంగా ఇనుప కడ్డీలు

**ప్రజాశక్తి-చిట్వేలి**

మండల పరిధిలోని మైలపల్లి పంచాయతీ ఎం.గొల్లపల్లిలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణం పిల్లలకు ప్రమాదకరంగా మారుతోంది. సుమారు నాలుగు సంవత్సరాల క్రితం సర్వశిక్ష అభియాన్ ద్వారా మంజూ రైన ప్రహరీ పూర్తిస్థాయిలో నిర్మాణాన్ని నోచుకోలేదు. ప్రహరీకి వినియో గించిన పిల్లర్స్ కడ్డీలను అలాగే వదిలేశారు. పాఠశాలలో వారం రోజుల క్రితం నాలుగవ తరగతి విద్యార్థిని శ్రీగౌరీ పాఠశాల ఆవరణలో పరిగె త్తుతుండగా ప్రమాదవశాత్తు పిల్లర్స్‌కు వదిలేసిన కడ్డీలు తలకు తగిలి గాయం కావడంతో ఉపాధ్యా యులు ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. ఈ విషయంపై ఎంఇఒ కోదండ నాయుడుకు సమా చారం అందించినా నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించడం బాధాకరం. సర్వశిక్ష అభియాన్, నాబార్డ్ నిధుల కింద ఎంపికై పనులు పూర్తికాక మండల పరిధిలో సుమారు మూడు పాఠ శాలలు ఉన్నాయని సమాచారం. అన్ని పాఠశాలలో నాడు-నేడు పనులతో అన్ని రకాల హంగులతో రూపుదిద్దు కుంటున్నా ఈ పాఠశాలకు మాత్రం ఎలాంటి మెరుగైన వసతులు లేక విద్యా ర్థులు ఇబ్బందులకు గురవు తున్నారని తల్లిదం డ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ప్రహరీని నిర్మించి, ప్రమాదాల నుంచి విద్యార్థులను గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

గాయపడిన విద్యార్థిని

### పిల్లలను బయటకు పంపాలంటే భయం

పాఠశాల ఆవరణలో పిల్లలు తిరిగేటప్పుడు భయం వేస్తోంది. అధికారులకు సమాచారం ఇచ్చామని, ఇంకా పరిష్కారం కాలేదు. పిల్లలు పాఠశాల నుంచి ఇంటికి వెళ్ళినంత వరకు ఆందోళనకంగానే ఉంటోంది.

**-జయరామయ్య, ప్రధానోపాధ్యాయులు, గొల్లపల్లి.**

# బిల్లులు మంజూరుకాక ఆగిన ఇంటి నిర్మాణం

### - కాళ్లరిగేలా తిరిగినా పట్టని అధికారులు

**ప్రజాశక్తి-చిట్వేలి**

ఆగిపోయిన ఇంటి నిర్మాణాన్ని చూపుతున్న వెంకటలక్ష్మీ

మండల పరిధిలోని చిట్వేలి దళితవాడకు చెందిన సింగనమాల వెంకటలక్ష్మీ ఆగిపోయిన తమ ఇంటి నిర్మాణం కోసం పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పట్టించుకునే వారే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. 2018వ సంవత్సరం మే నెలలో ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా అప్పట్లో టిడిపి ప్రభుత్వ హయాంలో ఇల్లు మంజూరు చేశారని తెలిపారు. తన భర్త గంగాధర్ విభిన్న ప్రతిభావంతుడు కావడంతో ప్రభుత్వం పక్కా గృహాన్ని కల్పించడమే అదృష్టంగా భావించి హుటాహుటిన గృహనిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ఇంటి నిర్మాణం జరుగుతున్న సమయంలోనే ఎన్నికల కోడ్ రావడంతో గృహనిర్మాణ బిల్లులు పెండింగ్‌లో పడడమే కాకుండా, ఇంటి నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగిపోయిన బిల్లులను మంజూరు చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా మండల అధికారులకు, గృహ నిర్మాణశాఖ అధికారుకు భర్తతో కలిసి అనేకమార్లు అనేక సార్లు అర్జీలు సమర్పించిన ఫలితం శూన్యంగా మారిందన్నారు. ప్రజాప్రతినిధులకు సైతం మా గోడు వినిపించామని పట్టించుకున్న నాథుడే కరువయ్యారని వాపోయారు. జగనన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న వసతి గృహాలు మాలాంటి పేదవారికి అందని ద్రాక్షాలా మారిందని అన్నారు. మండలస్థాయి అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులకు తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించామని పేర్కొన్నారు.నిరుపేదలమైన తమకు పక్కా గృహం నిర్మించుకొని జీవనం కొనసాగించేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ఈ విషయంపై హౌసింగ్ ఎఇ సుధాకర్‌ను వివరణ కోరగా 2019వ సంవత్సరానికి ముందు పెండింగ్‌లో ఉన్న ఇంటి బిల్లులు పంపినా ఇంతవరకు ఆ బిల్లులు రాలేదని, అందులో భాగంగానే వెంకటలక్ష్మి గృహ నిర్మాణం బిల్లు కూడా ఆగిందని తెలిపారు.

# రుణాలను జీవనోపాధికి ఉపయోగించుకోవాలి : పీడీ

సమావేశంలో మాట్లాడుతున్న పీడీ సత్యనారాయణ

**ప్రజాశక్తి-రామాపురం**

డ్వాక్రా సంఘ సభ్యులు బ్యాంకులో తీసుకున్న డబ్బులను జీవనోపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం డ్వాక్రా విఒ లీడర్లు, యానిమేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో పేదరిక నిర్మూలన తగ్గించడానికి ఇఒ లీడర్లు, యానిమేటర్లు కృషి చేయాలన్నారు. బ్యాంకులలో అప్పులు సక్రమంగా సకాలంలో చెల్లిస్తున్న సంఘాలను ఎ గ్రేడ్ చేయాలని వెలుగు సిబ్బందికి సూచించారు. సంఘాల్లో తీసుకున్న రుణాలు రికవరీలు సక్రమంగా చెల్లించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 30,500 స్వయం సహాయక సంఘాలకు శ్రీనిధికి కింద రూ.112 కోట్లు, బ్యాంకు రుణాలు రూ.261కోట్లు ఇచ్చామన్నారు. మండలంలో 727 స్వయం సహాయక సంఘాల గాను బ్యాంకు రుణాల కింద 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రూ.11 కోట్లు. శ్రీనిధి కింద రూ.1.10కోట్లు ఉన్నతి ఎస్‌సి, ఎస్‌టి పథకానికి రూ.60 లక్షలు, సిఐఎఫ్ కింద హౌసింగ్‌లో రూ.41 లక్షలు, 332 మంది లబ్ధిదారులకు ఇచ్చినట్లు తెలిపారు. జగనన్న తోడు కింద తోడు 305 మంది గాను ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.35. 50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు ప్రతినెల క్రమం తప్పకుండా కట్టే విధంగా గ్రూపు లీడర్లు, వెలుగు సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. బ్యాంకు నుంచి అప్పు తీసుకొని సక్రమంగా చెల్లించిన సంఘాలకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎపిఎం దేవసేన, సిసిలు, యానిమేటర్లు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం జగనన్న ఆరోగ్య సురక్ష : 'గడికోట'

**ప్రజాశక్తి - రాయచోటి టౌన్**

రాయచోటి : మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దేశానికే ఆదర్శంగా జగనన్న ఆరోగ్య సురక్ష నిలుస్తోందని వైఎస్ఆర్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపాలిటీలోని బండ్లపెంట దర్గా పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం సందర్శనలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషతో కలిసి అయన పాల్గొన్నారు. శిబిరంలో ఓపి నమోదు కేంద్రం, రోగులను వైద్యులు పరీక్షించు కేంద్రాలు, రక్త పరీక్షలు నిర్వహించు కేంద్రం, మందులు పంపిణీ కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా, రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి, అవసరమైన వారందరికీ వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమన్నారు. రాష్ట్రంలో సుమారు కోటి, 63 లక్షల కుటుంబాల్లోని దాదాపు ఐదు కోట్ల మందికి చెందిన ఆరోగ్య డేటాను సేకరించారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఏడు రకాల ఆరోగ్య, వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను ఉచితంగా అందజేసి, ఇంకా మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తామ న్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలలో కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితర ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిఎం అండ్‌హెచ్‌ఒ కొండయ్య, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, సీనియర్ నాయకులు జమాల్ ఖాన్, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహామాన్, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, కౌన్సిలర్లు పద్మావతి, ఆసీఫ్ అలీఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,ఇర్షాద్, కో-ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్‌వలీ, ముదిరాజ్ యువసేన జిల్లా కార్యదర్శి విక్కీ దేవేంద్ర, జావీద్, అమీర్, వైద్యాధికారులు డా మహేశ్వర రాజు,డా ప్రసాద్, ఎంపిహెచ్ ఇఒ ప్రసాద్ బాబు యాదవ్,మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున పాల్గొన్నారు. **కలకడ :** మండలంలోని నడిమిచర్ల పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవిరవికుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కృష్ణారెడ్డి, సర్పంచ్ నల్లమ్మ, ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, వైద్యాధికారులు కిషోర్ కుమార్‌రెడ్డి, మల్లికా ర్జునరావు, జవహర్‌బాబులు నరసిం హారెడ్డి, బాబురెడ్డి పాల్గొన్నారు. **పెనగలూరు :** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎఒ పద్మభూషణ్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మురళీ తెలిపారు. మండలంలోని కట్టవారిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలుమోహన్, జడ్‌పిటిసి సుబ్బరా యుడు, ఎంపిటిసిలు శ్రీనివాసులు, వైసిపి కన్వీనర్ బాలు శివప్రసాద్, వైద్య సిబ్బంది, సచి వాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొ న్నారు. **తంబళ్లపల్లి :** మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య సేవలు అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కె.జ్యోతి తెలిపారు. కన్యమడుగులో సర్పంచులు శ్యామ లమ్మ , జ్యోతి ఎంపిటిసి సభ్యులు మహేష్ ఆధ్వ ర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో మల్లయ్య కొండ చైర్మన్ కెఆర్ మల్‌రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చౌ డేశ్వర్, ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎంఇఒ నాగ సుబ్బరాయుడు, నాయకులు రామశంకర్‌రెడ్డి, మద్దిరెడ్డి పాల్గొన్నారు. **వీరబల్లి :** ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని ఎంపిడిఒ మల్లీశ్వరి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మట్లి పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు గ్రామ సర్పంచ్ నాగార్జున చారి అధ్యక్ష తన ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్‌బాబు, డాక్టర్ మనీషా, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ యుగంధర్, సిహెచ్‌ఒ సుధాకర్, పిహెచ్‌ఎన్ గంగమ్మ, సూపర్వైజర్ సరోజ, శివయ్య, వైద్యసిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **పీలేరు:** తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం ఆధ్వర్యంలో మంగళవారం పీలేరు మండలం, బోడుమల్లువారిపల్లె ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రోగులను పరీక్షించి మందలుఉ పంపిణీ చేశారు.కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌రెడ్డి, డాక్టర్ సాయి శిరీష, డాక్టర్ ఎస్.తారాణా, డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి హరిప్రసాద్, వైసిపి నాయకులు జ్ఞానశేఖర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయాలి : జడ్జి

**ప్రజాశక్తి-పీలేరు**

మానసిక ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక గుణాలను వెలికి తీసి వాటిని ప్రోత్సహించాలని పీలేరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.గాయత్రి తెలిపారు. మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో ప్రపంచ మాన సిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రత్యేక ప్రతిభావంతులపట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, వారి ఇష్టాలను గుర్తించి, తగిన విజ్ఞానాన్ని అందివ్వాలని చెప్పారు. అంగవైకల్యం ఉన్నవారికి ప్రభుత్వ పరంగా ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని, పదిమందికీ సాయపడే స్థాయికి ఎదగాలని కోరారు. మహిళ గర్భం దాల్చాక ఆందోళన చెందించే విషయాలకు దూరంగా ఉంటూ మనసును ప్రశాంతంగా ఉంచాలని, పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. తద్వారా పుట్టబోయే పిల్లలు మంచి ఆరోగ్యవంతులుగా జన్మించే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పిల్లల చేత బొమ్మలు గీయించడం, వాటికి రంగులద్దడం అలవాటు చేయడం వల్ల పిల్లల్లో మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు లోకేశ్వర్‌రెడ్డి, పద్మావతి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ శివయ్య, సూపరింటెండెంట్ సతీష్, ధరణి కుమారి పాల్గొన్నారు.

వృద్ధుడిని కాపాడుతున్న పోలీసులు, విద్యార్థులు

## మానవత్వం చాటుకున్న పోలీసులు

**ప్రజాశక్తి-కలకడ**

మండల కేంద్రమైన కలకడ పోలీసులు తమ మానవత్వాన్ని చాటుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండల కేంద్రమైన కలకడ సమీపంలోని చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై ఉన్న సత్యవతినదిపై నిర్మించిన బ్రిడ్జిపై నుంచి ప్రమాదవశాత్తు ఒక వృద్ధుడు పడిపోయిన విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ తిప్పేస్వామి తన సిబ్బందితో, స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు కలసి వెళ్లి సహాయ సహకారాలు అందించారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు..మంగళవారం సాయంత్రం గంటల సమయంలో గంగిరెడ్డిగారిపల్లి గ్రామ నికి చెందిన వెంకటయ్య(70), పీలేరుపట్టణం లోని సత్యవతి నది బ్రిడ్జ్ పైనుండి ప్రమాద వాసత్తు క్రింద పడిపోయి అక్క ఉన్న బురద ఉబీ లో ఇరుక్కొని పోయినట్లు సమాచారం వచ్చిందన్నారు. హుటాహుటిన అక్కడికి చేరుకొని ఊబిలో నుంచి వెంకటయ్య ను అక్కడ ఉన్న కాలేజీ విద్యార్థుల సహాయంతో బయటకు తీసుకొచ్చామన్నారు. అనంతరం వెంకయ్య ప్రథమ చికిత్స అందించి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ప్రతాప్, మునిరాజా, ఆదర్శ విద్యార్థులు నందకుమార్, పవన్ కుమార్, గౌతమ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న సురేష్‌బాబు

## 'ఆయిల్‌ఫామ్' సాగుపై రైతులకు అవగాహన

**ప్రజాశక్తి-నందలూరు**

ఉద్యానశాఖ, సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై మండలములోని నల్లతిమ్మయపల్లె, లేబాక , ఎర్రచెరువుపల్లె రైతు భరోసా కేంద్రాల పరిధిలో రాజంపేట ఉద్యాన అధికారి జి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంట సాగుకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ప్రోత్సాహకాలను అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హెక్టార్‌కు 143 మొక్కలు నాటుకోవాలని, ఉద్యానశాఖ నుంచి స్వదేశీ రకానికి హెక్టార్ కు రూ.20వేలు, దిగుమతి రకానికి రూ.28వేలు రాయితీని కల్పిస్తుందని చెప్పారు. ఆయిల్ ఫామ్ నాటిన మొదటి 4 నుంచి 8 ఏళ్ల పాటు ఎకరాకు 6 నుంచి 7 టన్నులు దిగుబడి వస్తుందన్నారు. 8 ఏళ్లు పైబడిన తోటల్లో ఎకరానికి 8 నుంచి12 టన్నులు దిగబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తూ బిందు సేద్య పరికరాలు కూడా సన్న ,చిన్నకారు రైతులకు 90శాతం, ఇతర రైతులకు 70 శాతం రాయితీని కల్పిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విహెచ్‌ఎలు హేమజ్యోతి, వరుణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

## నేడు హసనాపురంలో గడప గడపకూ..

**ప్రజాశక్తి-రామాపురం**

మండలంలోని హసనాపురం పంచాయతీలో బుధ, గురువారాలు చింతలవాండ్లపల్లి నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఒ హైదరవల్లి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గడికోటశ్రీకాంత్ రెడ్డి ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని హాజరుకావాలని ఆయన తెలిపారు బుధవారం ఉదయం 6 గంటల నుంచి చింతల వాండ్లపల్లి నుండి ప్రారంభమవుతాదని ఆయన అన్నారు.

ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ లోకేష్‌రెడ్డి

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ప్రజాశక్తి-తంబళ్లపల్లి**

ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చునని ఎస్ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో ఆటోడ్రైవర్లు వాహన సోదరులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగించారు. నిర్లక్ష్య ధోరణితో నిబంధనలు అతిక్రమించి మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురైన వారు వికలాంగులుగా మారడం, పలువురు మృత్యువాత పడడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. మత్తుమందు సేవించి డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మితిమీరిన వేగం సామర్థ్యానికి మించిన ప్రయాణికులను తీసుకెళ్లడం చేస్తే చర్యలు తప్పన్నారు.

## పోస్టల్ పథకాలు వినియోగించుకోండి

**ప్రజాశక్తి-రామాపురం**

తపాలా శాఖలోని పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సౌత్ సబ్‌డివిజనల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు కోరారు. మండలంలో మంగళవారం జనంలోకి మనం కార్యక్రమం ద్వారా తపాలా శాఖలోని పలు రకాల పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తపాలా శాఖలోని చిన్న మొత్తాల పొదుపు, సుకన్య సమృద్ధి యోజన, మహిళా సన్మాన యోజన, గ్రామీణ తపాలా జీవితబీమా, తపాల జీవిత భీమా టైం డిపాజిట్, ప్రమాదబీమా పాలసీలు ప్రజలకు వివరించి చైతన్యవంతులు చేయాలన్నారు. రాచపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ తపాలాశాఖ పథకాలన్నిటినీ తాము గ్రామాల ప్రజలకు తెలియజేస్తామని తద్వారా తపాలా శాఖ అభివృద్ధికి సహకరి స్తామన్నారు. సమావేశంలో గ్రామీణ తపాలా జీవిత బీమా డెవలప్మెంట్ ఆఫీసర్ మునాఫ్ మాట్లాడుతూ తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ తపాలా శాఖ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు.సమావేశం అనంతరం తపాలాశాఖ పథకాలు అత్యధికంగా చేసిన బ్రాంచ్ పోస్టుమాస్టర్లను పూలమాలవేసి దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బిటి పల్లె, లక్కిరెడ్డిపల్లె, రామాపురం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న తపాలా శాఖ ఉద్యోగులు